వేతన బకాయిలు చెల్లించాలని ధర్నా

నిరసనతెలుపుతున్న ఔట్‌సోర్సింగ్‌ఉద్యోగులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

విద్యా శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు త రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని నిరసన తెలియ జేశారు. రామచంద్రాపురం మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు భోజనం విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఆర్‌సి ప్రకారం వేతనాలు పెంచాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు కాంట్రాక్టు ఉపాధ్యాయులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

- సకాలంలో కొనుగోళ్లు చేయాలి
- ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-మండపేట

మరికొద్ది రోజుల్లో వరి పంట కోతకు రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. క్షేత్రస్థాయిలో రెవెన్యు, వ్యవసాయ శాఖ సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించి ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. పారదర్శకంగా కొనుగోలు జరిగేందుకు మండల అధికారులు రెవెన్యూ, వ్యవసాయ, సివిల్ సప్లయ్ శాఖలను సమన్వయం చేశారు. గత ఖరీఫ్ సీజన్‌లో తలెత్తిన సమస్యలు రైతుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని పక్కాగా కొనుగోలుకు రంగం సిద్ధం చేసినట్లు తహశీల్దారు టిఆర్.రాజేశ్వరరావు, ఎఒ ఏసుబాబులు తెలిపారు. పద్ధతి ప్రకారం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల ఎంపిక ధాన్యం మాయిశ్చర్ పరీక్ష రైతులకు గోనెసంచులు అందజేత అనంతరం ధాన్యం రైసుమిల్లుకు చేరవేత తదితర ప్రక్రియను అటు కంప్యూటర్ ఇటు మాన్యువల్‌గాను పూర్తిచేసి రైతు ధాన్యం అమ్మిన 21రోజుల లోపులోనే రైతు బ్యాంకు ఖాతాలో నేరుగా జమ అయ్యే విధంగా శాఖల సమన్వయంతో పని చేస్తామని తెలిపారు.

మండపేట మండలంలో ఈ రబీ సీజన్ కు సంబంధించి 16587 ఎకరాల్లో ఎంటియు 1121 (సన్నాలు) ఎంటియు 3626 (బొండాలు) 4259 ఎకరాల్లో రైతులు వరిని పండిస్తున్నారని ఈ నెల 7వ తేదీ తరువాత కోతలు ప్రారంభమవుతాయని ఎఒ అన్నారు. 63,446 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా కాగా ఎంటియు 1121 రకం 47,155 మెట్రిక్ టన్నులు ఎంటియు 3626 రకం 16,290 మెట్రిక్ టన్నులు. మండపేట పట్టణంలో ఒకటి గ్రామీణ ప్రాంతాల్లో 23 ఆర్‌బికెలు, 6 సొసైటీలు ఉన్నాయని అన్నింటిలోను ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. అయితే బొండాలు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాలిసి ఉందన్నారు.

ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న రైతులు

ఏడిద ఆర్‌బికెలోధాన్యంలో తేమ శాతం పరీక్షిస్తున్న సిబ్బంది(ఫైల్)

ఆందోళనలో రైతులు

నాలుగైదు రోజుల్లో వరిపంట కోతకు రానున్న నేపథ్యంలో గత నాలుగు రోజుల నుంచి అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న గాలి, వానలకు పంట దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సీజన్లో ధాన్యం వర్షాలకు తడిసి నష్ట పోయామని ఈసారైనా నష్టాల నుంచి గట్టెక్కుదామని చూస్తున్నామని రైతులు అంటున్నారు.

సహకారం అందించాలి

గత ఏడాది తలెత్తిన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం త్వరగా ధాన్యం కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర అందించడంతో పాటు శాఖల సమన్వయంతో అధికారులు రైతులకు పూర్తి సహాయ సహకారాలందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

నేలకు ఒరిగిన వరి చేలు

వాతవరణంలో మార్పుల నేపథ్యంలో గాలి వానకు పలు ప్రాంతాల్లో వరి చేలు నేలకు ఒరిగాయి. దీంతో కోత సమయంలో అవస్థలతో పాటు అదనంగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు.

చలో ఢిల్లీకి నాయకుల పయనం

ప్రజాశక్తి - మండపేట

ఏప్రిల్ 5న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఐటియు నాయకులు, కార్మికులు మంగళవారం తెల్లవారుజామున మండ పేట నుంచి బయలుదేరారు. కార్మికులు, రైతు లు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా లక్షలాది మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.దీన్ని విజయ వంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కష్ణవేణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంపదనంతా పెట్టుబడిదారులు, కార్పొరేట్లు దోచుకుంటున్నారన్నారు. దేశ ప్రజలపై ఎక్కువ పన్నులుమోపడంతో మధ్యతరగతి, సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. లేబర్ కోడ్ల పేరుతో కార్మిక హక్కులనుకాలరాస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు భద్రత లేకుండా చేస్తున్నారని, కౌలు రైతులకు రక్షణ లేదన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై దాడులు రోజురోజుకూపెరిగిపోతున్నాయన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో కార్మిక నాయకులు వార నాగేంద్ర ప్రసాద్, కె.విజయ్, ఎం. సూర్యకుమారి, వి.సత్య దుర్గ దేవి, అనంతలక్ష్మి, పుష్పవతి, శివకుమారి, విజయ్ కుమారి, సత్య నాగమణి, 35 మంది ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

మండపేట నుంచి ఢిల్లీ వెళుతున్న సిఐటియు నాయకులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ 15.65 కోట్లతో భైరవపాలెం గౌతమి గోదావరినదిలో గాడేరు క్రీక్ నుంచి నీలార్వ రేవు వరకు పూడిక తీత కాల్వ పనులకు, గుత్తెన దీవి పాజెక్ట్ పరిధిలో ఉన్న పాతఇంజరం-ఎదుర్లంక గ్రామంలో జగనన్న హౌసి ంగ్ పథకం ద్వార రూ 2.90కోట్లతో 33/11కె వి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టనున్నార. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హాజరయ్యారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి 50సెంట్లు స్థలం ఇచ్చిన స్థల దాత ఎదుర్లంక సొసైటీ అధ్యక్షులు ముదునూరి వరహాలరాజును కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, వైస్ ఎంపిపి తోట మాణిక్యాలరావు భైరవపాలెం, పాతఇంజరం-ఎదుర్లంక గ్రామ పంచాయతీ సర్పంచ్ లు పెమ్మాడి భవాని, ముదునూరి పద్మ, వార్డు సభ్యులు, బైరవ-పాలెం, గుత్తెనదీవి,ఎం పి టి సి సభ్యురాలు కాలాడి నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఎంఎల్‌ఎ సతీష్, కలెక్టర్ తదితరులు

పాలన వికేంద్రీకరణతో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాల పునర్విభజన లో భాగంగా ఏర్పడిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆరం భం నాటికి సమస్యలు ఎక్కువగా ఉండేవని, పరిపాలన వికేంద్రీ కరణతో జిల్లాల ఏర్పాటు మూలంగా సమస్యలు చాలా వరకు పరిష్కరించామని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుక లను కేక్ కట్ చేసి కలెక్టరేట్ సిబ్బం దితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన కొత్తలో చాలా సమస్యలు ఆటంకాలు ఉండేవని వాటిని దశలవారీగా పరిష్కరించి జిల్లా పరిపాలనపై పట్టు సాధించా మన్నారు. జిల్లా ప్రజలందరికీ జిల్లా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యంత్రాంగం జిల్లా ప్రజలు సంక్షేమ అభివృద్ధిపై మరింత దృష్టిని సారించేందుకు గత ఏడాది సన్నద్ధతతో పరిపాలనా పరంగా పునాది పడింద న్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు కలెక్టరేట్ పరిపాలనాధి కారి కాశీ విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ఇతర ఉద్యోగులు

తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మంగళవారం మంత్రి స్థానిక మండల పరిధిలోని పేరూరు పేట వై.జంక్షన్ వద్ద రవాణా ద్వారా తాగునీరు సరఫరా చేసే ట్యాంకర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంతో పాటుగా తాగునీటి వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. అధికారులు కూడా తాగునీటి ఎద్దటి సమస్యలపై అప్రమత్తమై వెంటనే పరిష్కరించేందుకై సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్, డాక్టర్ శ్రీకాంత్ ,స్థానిక సర్పంచ్ అరుణ, ప్రజా ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకర్ ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంత కాలనీలోని టిడ్కో ఇళ్ల వద్ద నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబులు అన్నారు. మంగళవారం టిడ్కో గహాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నివాసముంటున్న వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 90 శాతం పూర్తి చేసిన నిర్మాణాలలో గోడలు పగలడం, నీరు లీకవడమేనా మీరు చేసిన పని అని ప్రశ్నించారు లబ్ధిదారులు నివాసం ఉండేందుకురాగానే విద్యుత్, సౌకర్యం , నీరు ఏర్పాటు చేస్తామన్నారు.వీరి వెంట కౌన్సెల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు తదితరులు ఉన్నారు.

జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు

జగ్జీవన్‌రామ్ జయంతి

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. హెచ్‌ఎం చిట్టూరి వెంకట శ్రీధర్, విద్యార్థులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు బోనం సునీత, పి.శేషారత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలపై పన్నుల భారం

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపిందని టిడిపి రాష్ట్ర మహిళా ప్రతినిధి దండంగి మమత విమర్శిం చారు. చింతలూరులో ఆమె నివాసంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓడిపోతుందనే భయం మంత్రుల్లో నెలకొందన్నారు. మహిళలు చంద్రబాబుకి ఓటేస్తే తమ చేయి తామే నరుకున్నట్లు అని మంత్రి ధర్మాన వ్యాఖ్యానించడమే ఇందుకు నిదర్శనమని ఆమె అన్నారు. ప్రజలపై రకరకాలుగా కొండంత పన్నుల భారాన్ని మోపి, వచ్చిన సొమ్ములో అణువంత మాత్రమే పథకాల రూపంలో అందిస్తున్నారని ఆమె విమర్శించారు.

కార్టూ'నిజం'

ఇంకా నయమే... మా ఊర్లో అయితే సులభ్‌కాంప్లెక్స్‌లా మార్చేశారు తెలుసా..!

లబ్ధిదారులకు 'ఆసరా' చెక్కుల అందజేత

పిగన్నవరంలో ఆసరా చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల మంగళవారం మూడో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. వివరాలు ఇవి..

ఉప్పలగుప్తం మహిళల ఆర్థిక స్వాలంబనకు సిఎం జగన్ పాలనలో ప్రత్యేక స్థానం కల్పించారని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన మూడవ విడత ఆసరా లబ్ధిదారులకు చెక్కులు అందించే కార్యక్రమానికి మంత్రి విశ్వరూప్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్, ఎంఎల్‌సిలు బొమ్మి ఇజ్రాయిల్, కుడిపూడి సూర్యనారాయణ రావు, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు,వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** అల్లవరం మండలం పరిధిలోని కోడూరుపాడులో వైఎస్ఆర్ ఆసరా నిధులు విడుదల కార్యక్రమ సంబరాలలో మంత్రి పి.విశ్వరూప్ ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** పేదల సంక్షేమానికి సిఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేర్కొన్నారు. కాట్రేనికోనలో మండల కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మండలంలోని 1351 మహిళా సంఘాలకు రూ.8 కోట్ల 98 లక్షల 39,172 చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఏడిద చక్రపాణి రావు, కాశి బాల ముని కుమారి, ఎమ్ఎస్ ఎంఇ డైరెక్టర్ నల్లా బేబీ జానకి, జెడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, నడింపల్లి సూర్యనారాయణ రాజ, పాలెపు ధర్మా రావు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** సిఎం జగన్ ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ ఆసరాతో మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని రాజోలు రాపాక వరప్రసాదరావు తెలిపారు. మంగళవారం శివకోటలో తెలగ కల్యాణ మండప ఆవరణలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద ముడో విడత చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కేతా శ్రీనివాస్, డిఎల్‌పిఒ పి.విజయ థామస్, ఎంపిడిఒ ఎన్.బాలాజీ, ఎపిఎం ఎస్తేర్ లీలా, జెడ్‌పిటిసి సభ్యుడు మట్టా శైలజా, సర్పంచ్‌లు నక్కా రామారావు, రేవు జ్యోతి, మండలంలోని ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు, విఒఎ లు డ్వాక్రా సంఘాలు పలువురు పాల్గొన్నారు.

శివకోటిలో మహిళలకు చెక్కు అందజేస్తున్న రాజోలు ఎంఎల్‌ఎ వరప్రసాదరావు

గొల్లవిల్లిలో చెక్కును అందజేస్తున్న మంత్రి విశ్వరూప్, ఎంఎల్‌సిలు

మామిడికుదురు(పి.గన్నవరం) మహిళా సాధికారత కోసం సిఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పిగన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. పోతవరం లో 1515 డ్వాక్రా గ్రూపులకు 11కోట్ల 80 లక్షల 92 వేల 850 ఆసరా చెక్కు లను పంపిణీ చేశారు. ఎంపిపి అంబటి భూలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్ పర్సన్ నక్కా కష్ణవేణి, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యుల, సొసైటీ చైర్‌పర్సన్లు, ఎంపిడిఒ తాడి వెంకటాచారి, ఎపిఎం ఆర్.మురళీకష్ణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు యు.రాణి, డ్వాక్రా సంఘాల సభ్యులు, సమాఖ్య సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కాట్రేనికోనలో మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్

వంటసామగ్రి అందజేస్తున్న దృశ్యం

హైస్కూల్‌కు వంట పాత్రల బహూకరణ

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు అగ్రహారం హైస్కూల్లో మధ్యాహ్న భోజన నిర్వహణకు స్థానిక వాసి కట్టా వెంకట రమణ సుబ్రహ్మణ్యం, సత్య నారాయణమ్మ కుటుంబ సభ్యులు మంగళవారం రూ.17 వేల విలువ చేసే వంట సామగ్రి అందజేశారని హెచ్‌ఎం ఎంఎస్ఎస్ కుమారి తెలిపారు. దాత కుటుంబ సభ్యులను సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యురాలు విత్తనాల దుర్గాభవాని, ఉప సర్పంచ్ బి.రాంబాబు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ మట్టపర్తి సూర్య నారాయణ, ఆర్‌బికె ఛైర్మన్ ఎంఎం.శెట్టి, వార్డు సభ్యులు వారిని అభినందించారు.

అభినందనలు తెలుపుతున్న డిఇఒ

సైన్సు ఉపాధ్యాయునికి అభినందన

ప్రజాశక్తి - కాట్రేనికోన

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఈ ఏడాది పది మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారు. వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు లంకె హేమ శ్రీనివాసరావును మంగళవారం ముమ్మిడివరంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఒ కమల కుమారి సన్మానించారు. పాఠశాల హెచ్ఎం ఎన్ .వెంకటేశ్వరరావు ను కూడా దుశ్శాలువా కప్పి సన్మానించారు. డిఇఒ మాట్లాడుతూ జాతీయ ఉపకార వేతనాలకు పదిమంది విద్యార్థులకు తర్ఫీదు నిచ్చి ఎంపిక అయ్యేలా చేయడం పట్ల ఉపాధ్యాయులను అభినం దించారు. కాట్రేనికోన ఇంచార్జ్ ఎంఇఒ బొజ్జ రమణశ్రీ తో పాటు సిఎంఒ సుబ్రహ్మణ్యం, డిసిఇబి కార్యదర్శి బి.హనుమంతరావు, ఎంఎ ఎ కె.భీమారావు తదితరులు పాల్గొన్నారు .

పేకేరు పిహెచ్‌సి పరిధిలో 3 కరోనా కేసులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మం డల లో గల పేకేరు పిహెచ్‌సి పరిధిలో మూడు కరోనా కేసులు నమోదైనట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గా రావు దొర తెలిపారు ఆయన మంగళవారం పేకేరు, దంగేరు ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. పల్లిపాలెం పరిధిలో గల ముగ్గురు విద్యార్థులకు కరోనా పాజిటివ్ రాగా వారికి పేకేరు ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించి హోం ఐసోలేషన్ లో ఉంచినట్లు డిఎంహెచ్ఒ వివరించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లోనూ కరోనా వైద్య పరీక్షలు అనుమానిత కేసుల్లో పరీక్షించాలని దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. కరోనా కేసుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మాతా శిశు ఆరోగ్యం పై ఆన్లైన్ డేటాను సిద్ధం చేయాలని ఎఎన్ఎంలకు, ఆశాలను ఆదేశించారు. పేకేరు ఆరోగ్య కేంద్రం వైద్యులు దేవకుమార్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు


వివరాలు తెలుసుకుంటున్న డిఎంహెచ్ఒ

'జగనన్నే మా భవిష్యత్తు'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-మండపేట

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు అన్నారు. మంగళవారం స్థానిక 15, 20 వార్డులలో సచివాలయాల కన్వీనర్లకు, గృహ సారథులకు, వాలంటీర్లకు, కార్యకర్తలకు సన్నాహక సమావేశం కౌన్సిలర్ గ్రంథి శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. చైర్పర్సన్ రాణి, రాజాబాబు మాట్లాడుతూ కన్వీనర్లు, గహ సారథుల పరిధిలోగల ప్రతి ఇంటి ఇంటికి వాలంటీర్ల సహకారంతో వెళ్లి వారి అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికై తమ దష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, పట్టణ జెసిఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూల్ నందు జెడ్‌పిటిసి సభ్యురాలు, స్టేట్ HMFW మెంబర్ గూడపాటి రమాదేవి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థు లకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచిం చారు విద్యార్థులతో కలిసి భోజ నం చేస్తూ మధ్యాహ్న భోజనం పై విద్యార్థులను ఏ విధంగా పెడుతున్నారని ఆరా తీశారు. సిబ్బంది తో మాట్లాడుతూ నాణ్యతలో లోపం లేకుండా రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ప్రతి రోజూ కూడా విద్య బోధనతో పాటుగా జగనన్న గోరుముద్ద అమలును ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని తగు సూచనలను చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎం.హరి ప్రసాద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

భోజనాన్ని పరిశీలిస్తున్న రమాదేవి

నిర్మలాకుమారి కుటుంబానికి రూ.15 లక్షల సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రానికి చెందిన వైసిపి సీనియర్ నాయ కురాలు కొల్లి నిర్మలా కుమారి గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులైన కుమారుడు, కుమార్తెలకు ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి చొరవతో సిఎం జగన్ ఆదేశాలతో వైసిపి నుంచి రూ.10 లక్షలు, కొత్తపేట నియోజకవర్గ వైసిపి నుంచి రూ. 5 లక్షల మొత్తం రూ.15 లక్షల సాయం మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, సొసైటీ ఛైర్మన్ నల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

అందజేస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

అక్రమ నిర్మాణాన్ని పరిశీలించిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక కలువ పువ్వుసెంటర్లోని జామియా మసీదు స్థలం ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారంటూ ముస్లింల ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో మంగళవారం ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు వివాద స్థలాన్ని పరిశీలించారు. ముస్లిం పెద్దలు వారికి జరిగిన అన్యాయాన్ని ఆయనకు వివరించారు. తమకు న్యాయం చేసి మసీదు స్థలాన్ని కాపాడాలని ఎంఎల్‌ఎకు విజ్ఞప్తి చేశారు.

చర్యలు ఎందుకు తీసుకోలేదు?

స్థానిక కలువ పువ్వు సెంటర్లోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలెందుకు తీసుకోవడంలేదని ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్‌కుమార్ ను ప్రశ్నించారు. ఆయన కమిషనర్‌తో మాట్లాడారు. నిర్మాణానికి ప్లాన్ తీసుకున్నారా, తీసుకోనప్పుడు నిర్మాణం ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు.అనంతరం కమిషనర్ రాంకుమార్ మాట్లాడుతూ నిర్మాణదారులు ప్లాన్ కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలోనే స్థల వివాదం తలెత్తిందన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ స్థలం వారిదేనన్న కోర్టు కాపీని ఆర్డర్ కాపీ కార్యాలయానికి పంపించారన్నారు. ప్లాన్ మంజూరయ్యే వరకూ నిర్మాణపనులు నిలుపుదల చేస్తామని ముస్లింలకు హామీ ఇచ్చారు.

ఆవు దూడకు అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి -మండపేట

స్థానిక రాష్ట్ర పశుసంవర్ధక శిక్షణా కేంద్రంలో ఆవుదూడకు అరుదైన శస్త్ర చికిత్స మంగళవారం జరిగింది. ముమ్మిడివరం మండలం రాణేలంక గ్రామానికి చెందిన పాడిరైతు మట్టపర్తి వీరభద్రరావుకు చెందిన మూడు సంవత్సరాల దూడ గత ఎనిమిది రోజులుగా మేత మేయడంలేదు. దీంతో స్థానికంగా వైద్యం చేయించినా ఫలితం లేకపోవడంతో వైఎస్ఆర్ సంచార వాహనంలో స్థానిక పశుసంవర్ధక శిక్షణా కేంద్రానికి తీసుకువచ్చారు. డాక్టర్ కష్ణమూర్తి ఆధ్వర్యంలో వైద్య బందం పరీక్షలు నిర్వహించి పేగు మెలిపడిందని నిర్ధారించారు. అనంతరం దూడకు అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాన్ని కాపాడారు.

సబ్ స్టేషన్‌లో మరమ్మతులు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని మాండవ్యపురం సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల పనులు మంగళవారం చేపట్టారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక విజయలక్ష్మి నగర్, వీరభద్రపురం, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

నేరాలు ఘోరాలు

మైనర్‌పై అత్యాచారం

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో మైనర్‌పై అత్యాచారం జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. 5వ తరగతి చదువుతున్న పదేళ్ల బాలికపై వరుసకు బాబాయ్ అయిన 17 ఏళ్ల వయస్సు ఇంటర్మీడియట్ చదువుతున్న యువకుడు ఈ ఘాతకానికి పాల్పడ్డాడని బాలిక తల్లిదండ్రులు తెలిపారు. నాలుగు నెలలుగా బాలికను శారీరకంగా వేధిస్తున్నాడని తెలిపారు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరిస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని పిర్యాదులో పేర్కొన్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక పోవడంతో పోలీసులను ఆశ్రయించామని తెలిపారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ, రాజోలు సిఐ శేఖర్ బాబు చింతలపల్లి గ్రామం వెళ్లి దర్యాప్తు చేపట్టారు. బాధితుల నుంచి వివరాలు సేకరించారు. నిందితునిపై సెక్షన్ 376, 323, 506లతో పాటు పోస్కో యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

చోరీ చేసిన నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఉనుపులవారి వీధి కి చెందిన దాసరివీర వెంకటసత్యనారాయణ ఇంటికి తాళం వేసుకుని హాస్పిటల్ పని నిమత్తం కొలంక గ్రామం వెళ్లారు. గత నెల మార్చి 27 రాత్రి గుర్తు తెలియని చోరులు ఇంటిలో ప్రవేశించి 3 కాసుల బంగారం రూ. 5,500 నగదు దొంగిలించారు. బాధితుల పిర్యాదు పై రామచంద్రపురం టౌన్ ఎస్ఐ డి.సురేష్ బాబు కేసు నమోదు చేసి, సి ఐ వి.దుర్గారావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. రామచంద్రపురం గుబ్బలవారిపేటకు చెందిన కంచే సూర్య మణికంఠ, ఖండవల్లి కిరణ్ లను నిందితులుగా గుర్తించారు, వారిని సోమవారం కొత్తూరు జంక్షన్ వద్ద పట్టుకున్నారు. నిందితుల నుంచి బంగారం మొత్తం ను రికవరీ చేశారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించామని ఎస్ఐ తెలిపారు. నిందితులను గుర్తించడంలో కీలక పాత్ర వహించిన ఎస్ఐ డి.సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ వీరబాబు, కానిస్టేబుల్స్ జగదీష్, సూరిబాబులు, హోం గార్డ్స్ రామకష్ణ, మహేష్ లను జిల్లా ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి అభినందించారన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని మారేడుబాక శివారు ప్రాంతంలో జరుగుతున్న పేకాట శిబిరంపై సోమవారం సాయంత్రం పట్టణ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న చిక్కాల కష్ణార్జునరావు, ఆరి దుర్గారావు, దమ్మ రవిప్రసాద్, శీలం నాగభూషణరావు, మల్లెల శ్రీనివాసు, ఆనాల నాగబాబు, పెంటపాటి శ్రీనివాసులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 4 మోటార్ సైకిళ్లు, 5 సెల్‌ఫోన్లు, రూ.2840 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మండపేట టౌన్ పోలీసులు తెలిపారు.

హత్యాయత్నంపై కేసు నమోదు

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పోలీస్‌స్టేషన్ లో హత్యాయత్నంపై సోమవారం రాత్రి కేసు నమోదు చేశారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పార్ధసారథి నగర్‌కు చెందిన ఏడిద మణిరాజు పెయింటింగ్ పనిచేస్తుంటాడు. పనిముగించుకుని అతడు బయటకురాగా సమీపంలో ఉన్న గుండు వంశీకష్ణ మణిరాజుని మద్యం తాగుదామని అడిగాడు. అయితే అతనితో ఉన్న లౌసన్, పండు, ఏసు, దుర్గా, బన్నులు మేము వస్తామని మెయిన్ రోడ్డు లోని పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లారు. అక్కడ పాత మోటార్ సైకిల్ చూపించి ఇది నాదేనని చూడమని చెప్పి, మా బంధువుల అమ్మాయినే ప్రేమిస్తావా అంటూ మణిరాజు మెడపై వంశీకృష్ణ నరికాడు. మణిరాజునివైద్య నిమిత్తం మండపేట తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వంశీకృష్ణపై అట్రాసిటీ తదితర కేసులు ఎస్ఐ అశోక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పురుగు మందు తాగి ఆత్మహత్య

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కేదార్లంక శివారు వీధి వారి లంకకు చెందిన చలగాని సత్యం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం అంగర ఎస్ఐ చంటి తెలిపిన వివరాలు ప్రకారం.. వీధి వారిలంకకు చెందిన సత్యం గత కొద్దిరోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ సోమవారం ఉదయం బాధ ఎక్కువ కావడంతో ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగాడు. అతనిని కుటుంబ సభ్యులు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందినట్లు ఆసుపత్రి సమాచారం, మృతుని పెద్ద కుమారుడు సత్య వర్ధన రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- మండపేట

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక గొల్లపుంత కాలనీలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బిట్రా వీరవెంకట సత్యనారాయణ(38) లారీ డ్రైవర్ గా పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. రోజువారీ పనులలో భాగంగా మోటార్ స్విచ్ ఆన్ చేసి బకెట్ లో నీళ్లు పట్టుకుంటుండగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పట్టణ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పట్టణ ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

నేడు గుండె వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- కొత్తపేట

మండల పరిధిలోని వాడపాలెం గ్రామంలోని విజయవాడకు చెందిన గుండె వైద్య నిపుణులు డాక్టర్ వైవి. రావు హాస్పిటల్ వారిచే ఉచిత గుండె వైద్య పరీక్షలు బుధవారం ఉదయం 11:30 గంటలకు బైర్రాజు ఫౌండేషన్ ఆస్పత్రిలో నిర్వహిస్తారని గ్రామసర్పంచ్ ఆదినారాయణ మంగళశారం తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు గుండె దడ, గుండె నొప్పి, ఆయాసం తదితర ఇబ్బందులు పడుతున్నవారికి గుండె స్కానింగ్ పరీక్షలు, ఇసిజి పరీక్షలు ఉచితముగా చేస్తారని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. పాత రిపోర్ట్స్ ఉంటే తీసుకుని రావచ్చునని ఆయన తెలిపారు.

విజేతలను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ బేటినీడి శ్రీనివాసరావు

సెంట్రల్ జోన్ ఖోఖో టోర్నీ విజేత 'కిట్స్'

ప్రజాశక్తి - పెద్దాపురం

రెండు రోజులపాటు ప్రకాశం జిల్లా రైజ్ కళాశాలలో నిర్వహించిన జెయుఎన్‌ఎల్ కే సెంట్రల్ జోన్ ఖోఖో టోర్నీలో పెద్దాపురం మండలం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో చైర్మన్ బేటినీడి శ్రీనివాసరావు అధ్యక్షతన అభినం దన సభ నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈవో జెన్ని బాబు, ఏవో సందీపు, ప్రిన్సిపల్ సర్వ రామేశ్వరుడు, డిపిఇ పెద్దకాపు, పిఇటి స్వామి పాల్గొన్నారు.

బాడ్మింటన్ టోర్నీ విజేతలుగా రామకృష్ణ, జగన్

ప్రజాశక్తి - కాకినాడ

ట్రోఫీలు అందుకుంటున్న రామకృష్ణ, జగన్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా 90 ప్లస్ మాస్టర్స్ ఇన్విటేషన్ బాడ్మింటన్ టోర్న మెంట్ విన్నర్స్‌గా కాకినాడ కు చెందిన యు రామకృష్ణ, తునికి చెందిన జగన్ నిలిచారు. కాకినాడ ఆఫీసర్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో అహ్లాదక రంగా 90 ప్లస్ టోర్నీ జరిగింది. సుమారు 30 జట్లు ఈ టోర్నీలో పాల్గొ న్నాయి. ఈ పోటీల్లో రాజమండ్రి, తుని, పిఠాపురం, కాకినాడ, యానాంల నుండి క్రీడా కారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా కాకినాడ బాడ్మింటన్ అసో సియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, మాజీ అధ్యక్షులు చంద్రు గోవిందరాజు, బాడ్మింటన్ అసోసియేషన్ నాయకులు భామిరెడ్డి, వర్మ, శ్రీని వాసరెడ్డి, చక్రధర్‌రావు పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ టోర్నీలో రన్నర్స్‌గా గణేష్, రంగా, మూడోస్థానంలో సాయి, రాజ్ కిరణ్, రమణ, సునీల్ నిలిచారు.

కాంగ్రెస్ పార్టీకి నులుకుర్తి రాజీనామా

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రాజీనామా పత్రాలు చూపుతున్న నులుకుర్తి వెంకటేశ్వరరావు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్టు కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఎకాకినాడలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తన రాజీనామాకు సంబంధించిన విషయా లను వెల్లడించారు. 1998లో అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. 2001లో కాకినాడ రూరల్, 2006లో పెదపూడి నుండి జడ్‌పిటిసిగా రెండు సార్లు గెలుపొంది, జడ్పి చైర్మన్ ఎన్నికల్లో అవకాశం కొద్దిలో చేజారినట్లు తెలిపారు. 2009, 2019లో కాకినాడ రూరల్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేసి, కొద్దిగ ఓట్ల తేడాతో ఓటమి చెందానన్నారు. రాష్ట్రంలో వైకాపా, టీడీపీ, జనసేన వంటి ప్రాంతీయ పార్టీల ప్రభావం వల్ల కాంగ్రెస్‌లో ఉండి తనను నమ్ముకున్న పార్టీకి, కార్యకర్తలకు ఎటువంటి పనులు చేయలేనని గ్రహించడం వల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు పంపించానని తెలిపారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. సుమారు ఈ 26 ఏళ్ల కాలంలో సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలను నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

డాక్టర్ తాతారావుకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - నిడదవోలు

ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైన డాక్టర్ ఎవిఆర్ఎస్.తాతారావును కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు, ఆయన మిత్రులు పరామర్శించారు. పుష్పగుచ్ఛం అందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే నిడదవోలు ఆసుపత్రిలో నూతనంగా నియమితులైన డాక్టర్ తూరుగోపు కృష్ణంరాజును జువ్వల కలిశారు. పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట చోళ్లరాజు, కె.వసంతరాజు, ఎం.అర్జునుడు, కె.గోపి, టి.ఫ్రాన్సిస్ తదితరులు ఉన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రామకృష్ణ థియేటర్ వెనుక ఆవ ఎండోమెంట్ కాలనీలో 12 ఏళ్లుగా నివసిస్తున్న 54 మంది పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ వైసిపి నాయకుడు మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో హౌసింగ్ ఇఇ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. పట్టాలివ్వకుండా తప్పడు నివేదికలు ప్రభుత్వానికి పంపిస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని నినదించారు. ఈ సందర్భంగా మజ్జి అప్పారావు మాట్లాడుతూ 2014 లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక 54 మంది పేర్లు తొలగించేందుకు ప్రయత్నించారని అన్నారు. ఇది సరికాదని అన్నారు. అప్పటి ప్రతిపక్ష నాయకునిగా ఉన్న జగన్‌కు బాధితులు వినతిపత్రం ఇచ్చారన్నారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎంపీ భరత్ దష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లామన్నారు. అయితే కొందరు హౌసింగ్ అధికారులు సరిగా లేకపోవడం వల్ల వీరికి పట్టాలు ఇవ్వట్లేదన్నారు. ఇప్పటికైనా వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

తపస్విరెడ్డికి ఎంఎల్ఎ అభినందన

ప్రజాశక్తి-నిడదవోలు

ఐడబ్ల్యు వెక్టస్ గ్రీన్ క్విజ్‌లో గోల్డెన్ గ్రీన్ సర్టిఫికెట్ అందుకున్న కుంచాల తపస్విరెడ్డిని నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాసనాయుడు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ తపస్విరెడ్డి సాధించిన విజయం నిడదవోలుకి గర్వకారణమన్నారు . నిడదవోలు నారాయణ పాఠశాల్లో అయిదవ తరగతి చదువుతున్న తపస్వి రెడ్డి, ఇన్స్టిట్యూట్ అఫ్ వాటర్ అండ్ ఎన్విరాన్మెంట్ (ఇండియా) వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన క్విజ్ నందు 15 వ ర్యాంక్ కైవసం చేసుకుని జూనియర్స్ విభాగంలో 15 వ ర్యాంక్ పొందాడు. జనవరిలో నిర్వహించిన క్విజ్ ఫలితాలను విడుదల చేసిన ఐడబ్ల్యు వారు గోల్డెన్ గ్రీన్ సర్టిఫికెట్ ను పోస్ట్ ద్వారా పంపించారు. తపస్వి ఇటువంటి మరెన్నో విజయాలను సాధించాలని ఎంఎల్ఎ శ్రీనివాసనాయుడు ఈ ఆకాంక్షించారు.

అగ్ని ప్రమాదం జరిగిన కృపా ఫైర్ వర్క్‌షాప్

పెదపూడి సిహెచ్‌సిలో శేషారావుకు చికిత్స అందజేస్తున్న వైద్యులు

పెదపూడిలో అగ్ని ప్రమాదం

- ఇద్దరికి గాయలు, ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - పెదపూడి

పెదపూడి గ్రామంలో కపా ఫైర్ వర్క్‌షాపులో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించి ఇద్దరు వ్యక్తులకు గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పెదపూడి తహశీల్దార్ టి.సుభాష్ తెలిపారు. పెదపూడి గ్రామంలో కృపా ఫైర్క్ షాపులో మంగళవారం షాపు యజమాని డి.శ్రీనుతో పాటు మరో నలుగురు వ్యక్తులు పనిచేస్తున్నారు. అయితే మధ్యాహ్న సమయంలో యజమాని మరో ఇద్దర కలిపి భోజనం చేసి షెడ్‌కు దూరంగా ఉన్నారు. మరో ఇద్దరు డొకుబుర్ర రాజు, పల్లపాటి శేషారావు అనే ఇద్దరు వ్యక్తులు షెడ్లో ఉండి భోజనం చేస్తున్నారు. ఈ సమయంలో ఒక్కసారిగా చి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ మంటల్లో రాజు, శేషారావు ఇద్దరు తీవ్రంగా కాలిపోయారు. వెంటనే వారిని పెదపూడి సిహెచ్‌సిలో తరలించగా అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య కోసం కాకినాడ జిజి హెచ్ కు అంబులెన్స్ లో తరలించారు. వీరిలో శేషారావు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వెంటనే కాకినాడ రూరల్ సిఐ శ్రీనువాసు, ఎస్ఐ వాసు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అలాగే కాకినాడ ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు.

నాసా కాంటెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రతిభ కనబర్చిన శ్రీచైతన్య విద్యార్థులు

నాసా నిర్వహించిన ఎన్ఎస్-ఎస్-స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్-2023లో జగ్గంపేట శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. శ్రీ చైతన్య విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ అవార్డు విన్నింగ్ ప్రాజెక్టుగా ఎంపికైందని ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 308 పైగా వివిధ దేశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలో జగ్గంపేట శ్రీ చైతన్య పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులు తయారుచేసిన 138 ప్రాజెక్టులు ఎంపిక చేయగా వాటిలో 89 ప్రాజెక్టులు భారతదేశం నుంచే ఎంపికయ్యాయని తెలిపారు. అందులో 54 ప్రాజెక్టులు చైతన్య పాఠశాల విద్యార్థులే తయారు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 18 ప్రాజెక్టులు ఎంపికయ్యా యన్నారు. వీటిలో శ్రీచైతన్య విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను శ్రీచైతన్య పాఠశాలల ఎజిఎం వైఎన్ఎస్, ఆర్ఐ పి.శ్రీనివాస్, కోఆర్డినేటర్ పట్నాయక్, డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి గోవిందు, నాసా టీచర్ చిన్న పాల్గొన్నారు.

రహదారిని కమ్మేసిన కాలుష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సుంకరపాలెం 216 హైవేను అట్టల పొగ

తాళ్ళరేవు మండలం సుంకరపాలెం పరిధిలోని జాతీయ రహదారి 216 చెంతన, అట్టలు దగ్ధం చేయడంతో కాలుష్యం వెదజల్లి ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు గుర య్యారు. యానం ప్రాంతానికి చెందిన అట్టల కంపెనీ నుంచి రహస్యంగా లారీలతో అట్టలు జాతీయ రహదారి చెంతన డంపింగ్ చేసి వాటిని మంగళవారం దగ్ధం చేశారని స్థాని కులు తెలిపారు. దీనివల్ల వచ్చిన పొగ వల్ల జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణి కులకు సుమారు గంటల కొలది ఇబ్బందులు ఎదురయ్యాయి. దట్టమైన పొగ వ్యాపించడంతో జాతీయ రహదారి ప్రయాణం ప్రమాదకరంగా మారిందని ఇటువంటి చర్యలను సంబంధిత అధికారులు అరికట్టాలని విశ్వజన కళా మండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు డిమాండ్ చేశారు.

ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - పెరవలి

పాల్గొన్న ప్రముఖులు

లయన్స్ జోన్ చైర్మన్ వంక రాజకుమారి అధ్యక్షతన మంగళవారం ఖండవల్లి రవళి స్పిన్నింగ్ మిల్ ఆవరణలో స్పెషల్ జోన్ సోషల్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సంస్థల ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్ హాజరయ్యారు. సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.సత్యనారాయణరావు, సిహెచ్.సత్యనారాయణమూర్తి, బాబ్జి, వి.మురళీమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

8న వాహనాలకు వేలం

ప్రజాశక్తి -దేవరపల్లి

వివిధ కేసుల్లో పట్టుకున్న వాహనాలను ఈనెల 8న దేవరపల్లిలోని ఎస్ఇబి స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం వేస్తున్నట్లు సిఐ దిమ్మల సుధా తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్ కార్డు, రూ.5వేల డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలంలో వాహనాలను దక్కించుకున్న వారు 18 శాతం జిఎస్‌టితో కలిపి అదేరోజు డబ్బు చెల్లించాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాల కోసం దేవరపల్లి ఎస్ఇబి స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

గృహ సారథులతో ఎంపిపి సమావేశం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

వైసిపి విధానాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గ్రామ వాల ంటీర్లు, కన్వీనర్లతోపాటు, గృహ సార థుల తో సమావేశం నిర్వహించినట్లు ఉండ్రా జవరం ఎంపిపి పాలాటి యల్లారీ శ్వరి తెలిపారు. మంగళవారం పాలంగి సచి వాలయం ఆవరణలో సర్పంచ్ బొక్కా శ్రీని వాస్ అధ్యక్షతన ఈ సమావేశం జరి గింది. ఈనెల 7 నుంచి తిరిగి ప్రారంభం కానున్న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంపై ఎంపిపి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమ ంలో కన్వీనర్ దొడ్డ సూర్యనారాయణ, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

నేడు కడియంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - కడియం

విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం మండలంలోని వేమగిరి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం సరఫరాను నిలుపుదల చేస్తామనివిద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వేమగిరి, కడియం, జేగురుపాడు, కడియపుసావరం గ్రామాల్లో ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు .

ఆహార సంబంధిత పరిశ్రమలకు రుణాలు

ప్రజాశక్తి-అమలాపురం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం ద్వారా ఆహార సంబంధిత పరిశ్రమలకు విరివిగా రుణాల అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాస్థాయి ఉద్యాన కమిటీ సమావేశం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార సంబంధమైన పరిశ్రమలకు 35 శాతం సబ్సిడీ అందు తుందన్నారు. ఇందులో భాగంగా ఫిసాంద్ర పథకం ద్వారా షెడ్యూల్ కులాల మహిళల కేటగిరీకి 60 శాతం సబ్సిడీ 30శాతం అందించడం జరుగుతుందన్నారు. వెరసీ 90 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు మిగిలినవ కేటగిరీల వారికి 70 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. జిల్లాకు ఫిసాంద్ర కింద 216 ప్రధానమంత్రి ఫార్మలై జేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ కింద 51 యూనిట్లు మంజూరయ్యాయని వీటి మంజూ రు కు లక్షత వర్గాల వారి నుండి దరఖాస్తులు స్వీకరించి సద్వి నియోగపరుచుకునేటట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు దీనిపై విస్తత అవగాహన లక్ష్యత వర్గాల్లో పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మల్లికార్జునరావు జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ శివశంకర్ ప్రసాద్, ఎల్‌డి ఎం. లక్ష్మీనారాయణ, మెప్మా పీడీ ప్రియాంవద తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, నర్సిపూడి

ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు నోటీసు

రి.క. నెం./2023 తేది.04-04-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని నర్సిపూడి గ్రామపంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈదిగువ షెడ్యూల్ దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 13-04-2023 సంవత్సరము తేదీన ఉదయము 12.00 గంటల వరకు నర్సిపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డ్ టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామపంచాయతీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.సం.	ఐటమ్ వివరములు	టెండరు ధరావత్తు
1	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PH సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మొదలగు ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుట	రూ. 100/-
2	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PH సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-
3	2023-24 సామాగ్రి సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-

కండిబొట్ల శ్రీను, సర్పంచ్
గ్రామపంచాయితీ, నర్సిపూడి

సం/- ఆర్.ఎన్.వి.వి.సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, నర్సిపూడి, ఆలమూరు మండలం

యానాం వార్తలు

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ నూకరాజు, క్రైమ్ టీం

రూ.58 వేల విలువైన గుట్కా ప్యాకెట్ల పట్టివేత

ప్రజాశక్తి - యానాం

యానాంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. స్థానిక దొంతాబత్తులవారి వీధిలో గొడౌన్‌లో నిషేధిక గుట్కా ప్యాకెట్లను వంకాయల రామ్మూర్తి అనే వ్యాపారి అమ్మకాలు సాగిస్తుండగా దాడిచేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.58,400 లు విలువ చేసే ఏడురకాల గుట్కా ప్యాకెట్లు మొత్తం 54 కేజీలను స్వాధీనం చేసుకుని సిగరెట్,పొగాకు ఉత్పత్తుల చట్టం (కోట్పా) ప్రకారం కేసు నమోదు చేసి అతనిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విద్యాసంస్థలకు దగ్గరలో ఇటువంటి గుట్కాలు అమ్మడం నిషేధమన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాస్

ఘనంగా యాన్యువల్ స్పోర్ట్స్ డే

యానాం శివారు దొమ్మేటి పేట ఇసుక కాలవ వద్దగల సర్ ఆర్థర్ కాటన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్‌డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం బొంతు సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తైక్వాండోలో షణ్ముఖ్ దేవీనాథ్ ప్రతిభ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల యందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తొగరు శ్రీనివాస్ కుమారుడు షణ్ముఖ్ దేవీనాథ్ తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించిన విషయం తెలు సుకున్న ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి షణ్ముఖ్‌ను అభినందిం చారు. ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ స్థాయి 18-25 కిలోల విభాగం తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరచిన ఆదిత్య విద్యార్థి షణ్ముఖ్ దేవీ నాథ్‌ను, తండ్రి శ్రీనివాస్‌ను డీన్‌లు, ఎఒలు, సహచర సిబ్బంది అభినందించారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ :- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, బస్టాప్ ఎదురు, దేవరపల్లి.
- ఫస్ట్‌ఫ్లోర్, గణేష్‌చౌక్ సెంటర్, రవీంద్రభారతి స్కూల్ దగ్గర, నిడదవోలు.
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24.04.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 898.56 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

PUBLICATION

In The Court Of The Hon'ble Senior Civil Judge :: Amalapuram

I.P.No. 19 of 2022

Between:

Saripalla Satyanarayana Raju, S/o. Suraparaju, D.No. 2-27, Bhatnavilli, Amalapuram Rural Mandal. *...Petitioner*

VS

Saripalla Ramaraju, S/o. Satyanarayana Raju, Sitarama Lakshmi Towers, Flat No.1, 2nd Floor, Opp. Bheekana Hotel Lane, Puntha Road, Amalapuram. *...1st Respondent*

The above named petitioner has instituted the above creditor insolvency petition ageinst you, and the same stands posted to **20-04-2023 at 10:30 A.M.** for your appearance. You are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10:30 A.M. and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By The Order Of The Hon'ble Court//

D.V.V.S.MURTHY
Advocate, Amalapuram.
Cell: 98483 44577

Amalapuram,
03-04-23.

ప్రకటన

రాజమండ్రి నగర కాపురస్తులు **చవిటి మల్లేశ్వరరావు గారి కుమార్డు చవిటి సోమలింగేశ్వరరావు గారు** నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

సదరు చవిటి సోమలింగేశ్వరరావు గారు తమ యొక్క కుమార్తె అయిన పత్రి దుర్గ లక్ష్మినారాయణ అశోక్ గారి భార్య చవిటి సాయి ప్రియాంక కిని, ఆమె భర్త గారు సదరు సోమలింగేశ్వరరావు గారి అల్లుడు అయిన పత్రి దుర్గా లక్ష్మినారాయణ అశోక్ గార్కి ది. 23-5-2018న దివాన్‌చెరువు గ్రామపంచాయతీ, పాలచర్లలో గల హిమబిందు నగర్-5 అను లేఅవుట్‌లో 150 చ॥గ॥లు అనగా Part of Plot No.7లో ఉచితముగా ఇచ్చి ఉంటిరి. సదరు దాన శెటిల్‌మెంటు దస్తావేజులకు **ఒరిజినల్ లింకు దస్తావేజులు అనగా ది. 24-11-2004, Doc. No. 6251/2004, ది. 15-11-2011, Doc. No. 9734/2011 మరియు ది. 8-8-2012, Doc. No. 8020/2012** లకు జిరాక్సు కాపీలు తీయించుట కొరకు వారి ఇంటి నుండి అనగా విద్యుత్‌నగర్, రాజమండ్రి నుండి ది. 31-3-2023న సుమారు ఉదయం 10.30 గం॥లకు ఎ.వి.అప్పారావు రోడ్‌లో గల జిరాక్సు షాపుకు వెళ్ళుచుండగా సదరు పైన తెలిపిన మూడు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగ్ పడిపోయినది. కావున సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగ్ ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది తెలిపిన అడ్రసు వారికి అందజేయవలసినదిగా యావన్మందిని ఈ ప్రకటన మూలకముగా తెలియజేయడమైనది.

సత్యవోలు శ్రీరామచంద్రమూర్తి
అడ్వకేటు, ఎస్‌బిఐ కాలనీ
రాజమండ్రి శ్యామలానగర్, రాజమండ్రి
ది.03-4-23 సెల్: 9440890852

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 297/2022

Between:

Samudrala Venkateswara Rao, S/o. Ramayya, Hindu, aged 72 years, Business, R/o. D.No. 5-50, Main Road, Near Cheruvugattu Ramalayam, Rajanagaram, E.G.Dist., Andhra Pradesh. *...Plaintiff*

AND

Vanga Veera Raghavulu, S/o. Venkata Ramana, D.No. 46-13-17, Danavaipeta, Near Bharat Diagnostics Centre, Rajahmundry. *...Defendant*

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-4-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.వి.కె.రమేష్
డి.వాణి రమేష్
రాజమండ్రి
04-4-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

In the Court of the 9th Additional District Judge (MACT) at Kovvur, W.G.Dt.,

M.V.O.P. No 38/2022

Between:

Masa Mounika *...Petitioner*

AND

Aasu and others *...Respondents*

Notice to 2nd Respondents

1st Respondent: Aasu, S/o. Raheem Khan, aged 68 years, Male, Hindu, Driver of Container bearing No. NL 01 AE 8491, R/o. Khaji Kalan (190), Mewat, Sikrawa, Haryana, Pin: 122508.

2nd Respondent: RL Logistics and Warehousing Pvt. Ltd., Owner of container bearing No. NL 01 AE 8491, R/o. Street No-7, H.No. D228, Garhi Mendu, Bhajanpura, North East, Delhi - 110053.

In the above matter you are the 1st and 2nd Respondents and for your appearance the case was posted **to 04-05-2023.** On that day you can appear on your own or through an Advocate before the Hon'ble court **at 10.30 A.M.** Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)

KODURI NARASIMHA RAO
Advocate, Kovvur
Cell: 9440130579